TMEDIA
11వ వార్షికోత్సవం
2016 - 2026
ధన్యవాదాలు!

ఆద్రిత

(టీ మీడియా అనుబంధం)
రైతు అభివృద్ధే మా లక్ష్యం

వ్యవసాయం | పశుసంవర్ధక | ఉద్యానవనం | గ్రామీణాభివృద్ధి | అగ్రి వ్యాపారం

శనివారం, 12 సెప్టెంబర్ 2026 www.tmedianews.in రైతు కోసం.. రైతుతో.. ఎప్పుడూ... సంచిక: 248 | పేజీలు: 4 | ధర: రూ: 5/-

ఈ పూలు ఏళ్లపాటు వాడిపోవు!

- ఎకరానికి రూ.10 లక్షల ఆదాయం!

కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ఘనంగా చేసే వేడుకలరైనా, కేవలం ఇంట్లో చేసుకునే చిన్న ఫంక్షనైనా... వాటికి ప్రత్యేకమైన అందాన్ని తీసుకొచ్చేది మాత్రంట పుష్పాల్! మతక్మింటే పరమతాలతో పాటు అలంకరించిని రంగురంగు పూలు కనువిందు చేస్తాయి. అయితే, ఒక్కటే సమస్య. ఎంత ఖర్చు పెట్టి తెచ్చిన పూలైనా సరే.. కొన్ని గంటల్లోనే ముఖం మాడేస్తుంటాయి. మరికొన్ని ఒకటి రెండు రోజుల్లో వాడిపోతాయి. అలాగని ప్లాస్టిక్ పూలు అలంకరిస్తే వాటిలో సహజత్వం కనిపించదు. ఈ సమస్యలకు చెక్ పెడుతున్నాయి ఒకరకం పూలు! ఇవి కొనుగోలు దారులకు కనుల పంటగా నిలుస్తూ, సాగు చేసే రైతన్నలకు కాసుల పంట పండిస్తున్నాయి.

చావు లేని పూలు!

ఈ పూలకు రకరకాల పేర్లు ఉన్నాయి. స్ట్రా ఫ్లవర్స్, పేపర్ డెయిజీస్, ఫరెవర్ ఫ్లవర్స్, ఇమ్మోర్టల్ ఫ్లవర్స్... అంటూ పలు విధాలుగా పిలుస్తుంటారు. వీటి శాస్త్రీయ నామం మాత్రం "హెలిక్రిసమ్". గులాబీ, మల్లె, జాజీ వంటి పూలు ఎంత అందంగా ఉన్నా, వాటి జీవితం చాలా తక్కువ. ఒకరోజు, రెండ్రోజుల్లోనే వాడిపోతాయి. కానీ స్ట్రాఫ్లవర్స్ విషయంలో అలా కాదు. చెట్టు మీద ఉన్నప్పుడు ఎలా నిగనిగలాడుతాయో.. కోసి ఉపయోగించిన తర్వాత కూడా అంతే స్వచ్ఛంగా ఉంటాయి. అందుకే వీటికి "ఇమ్మోర్టల్ ఫ్లవర్స్" అంటారు. ఇవి సరైన విధంగా నిల్వ చేస్తే ఏళ్లపాటు తమ అందాన్ని నిలుపుకోగలవని నిపుణులు చెబుతున్నారు.

రైతులకు మంచి ఆదాయం

ఈ పుష్పం సన్‌ఫ్లవర్ కుటుంబానికి చెందినది. ఇందులో వందల రకాలున్నాయి. ప్రస్తుతం మహారాష్ట్రలోని బీడ్, నాగపూర్ జిల్లాల్లో కొన్ని ప్రత్యేక రకాలను సాగు చేస్తున్నారు. బీడ్ జిల్లాలోని ఖాంరేపాగ్లీ ప్రాంతానికి చెందిన ఇంజినీర్ ఈశ్వర్ శివాజీ మిండే ఈ పంటను సాగు చేసి చుట్టుపక్కల రైతులకు స్ఫూర్తిగా నిలిచారు. బంతి, చామంతి వంటి పూల మాదిరిగానే వీటిని కూడా పండించొచ్చని అంటున్నారు. నీటి లభ్యత కాస్త తక్కువగా ఉన్నా కూడా ఈ పూలను సాగు చేయడం సాధ్యమవుతుందని చెబుతున్నారు. సాగు చేసిన మూడు నెలలకే కోతకు వస్తాయి.

రైతులకు భయం లేదు

సాధారణంగా పూలన్నీ సమయానికి కోసేయాలి. మార్కెట్‌కు తరలించాలి. లేకపోతే చెట్టు మీదనే వాడిపోయే అవకాశం ఉంటుంది. కానీ... ఈ హెలిక్రిసమ్ మాత్రం వెంటనే అమ్మేయాల్సిన అవసరం లేదు. ఎలాగూ ఇవి వాడిపోవు కాబట్టి కొంతకాలం నిల్వ చేసుకుని, ధర బాగా ఉన్నప్పుడే అమ్ముకోవచ్చు. అంతేకాదు.. రైతులే పూలను దండలుగా, మాలలుగా, బొకేలుగా తయారు చేసి నేరుగా వినియోగ దారులకు విక్రయించుకోవచ్చు. ఇలా వాటి విలువను పెంచి అమ్మడం ద్వారా రైతులు మరింత ఆదాయం పొందుతున్నారు.

తోతాపురి మామిడి రైతులకు శుభవార్త

ప్రతి కిలోకు రూ.4 అదనపు సాయం
మొత్తం రూ.2,081 కోట్లు విడుదల

- అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల రైతులకు మేలు
- రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ
- మార్కెట్ కష్టాలు తీర్చేలా ప్రత్యేక నిధులు

అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల తోతాపురి మామిడి రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించింది. మార్కెట్లో ధరలు పడిపోయి నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ధరల వ్యత్యాస పథకం కింద ప్రతి కిలో మామిడికి నాలుగు రూపాయల చొప్పున అదనపు సాయం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా తోతాపురి మామిడి రైతులకు మేలు చేసేలా మొత్తం రెండు వందల ఎనిమిది ఒకటి కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేయడంతో రైతుల ఖాతాల్లో త్వరలోనే డబ్బులు జమ కానున్నాయి.

మార్కెట్ కష్టాలు తీర్చేలా ప్రత్యేక నిధుల విడుదల

ఈ ఏడాది తోతాపురి మామిడి పంట దిగుబడి భారీగా పెరగడంతో మార్కెట్లో ధరలు పడిపోయాయి. గత ఏడాదితో పోలిస్తే మూడు రెట్లు అధికంగా దిగుబడి రావడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా స్వల్పకాలిక రుణాలు వర్కింగ్ క్యాపిటల్ సమకూర్చింది. తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో ఏడు లక్షల మూడు వేల మెట్రిక్ టన్నుల పంటకు ఈ సాయం వర్తిస్తుంది. అధికారుల బృందాలు మామిడి మండీలు పరిశ్రమల్లో పర్యటించి రైతులకు మేలు చేసేలా పర్యవేక్షణ చేశాయి. సీజన్ చివరి దశలో నుంచి ధరలు పలకడంతో పాటు ప్రభుత్వం నుంచి అదనపు సాయం అందుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పట్టాభూముల కోసం ఎదురుచూస్తున్న కంసాన్‌పల్లి గ్రామస్థులు

పాలమూరు జిల్లాలో అదో మారుమూల గ్రామం. అరకొర వసతులు, కానరాని అభివృద్ధి, జాడలేని ఉపాధి అవకాశాలు. ఇది నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కంసాన్‌పల్లి ఊరి ముఖచిత్రం. సుమారు 350 కుటుంబాలు ఏ ఆధారం లేకపోవడంతో వందల ఏళ్లుగా సర్వే నెంబరు 229లో వెయ్యి 24 ఎకరాల ప్రభుత్వ భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఎందరో నిరుపేదలకు ప్రభుత్వం అసైన్డ్ భూములు పంచి ఆధారం కల్పిస్తుండగా వీరికి మాత్రం ఆదృష్టం దక్కలేదు.

పట్టాలివ్వకపోవడంతో అందని ప్రభుత్వ పథకాలు

నిజాం కాలంలో దామరగిద్ద మండలంలో పలు గ్రామాలు కర్ణాటకలో కలబురగి జిల్లాలో ఉండేవి. అప్పటి నుంచే కంసాన్‌పల్లి వారు భూములు సాగుచేసుకుంటుండగా తమ పూర్వీకులు శిస్తులు శిస్తుం చెల్లించారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఈ స్థలాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు ప్రతిపాదించారు. 200 ఎకరాలు రైతులకు పట్టాలిచ్చి మిగతా భూములు తీసుకునేందుకు ప్రయత్నించారు. ఖాళీగా ఉన్న 400 ఎకరాల్లో పరిశ్రమ ఏర్పాటు చేస్తే ఫరవాలేదని తాము సాగు చేస్తున్న భూమిని మాత్రం లాక్కోవద్దంటూ రైతులు రోడ్డెక్కారు. నాటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టడంతో ఆ ప్రతిపాదన ఆటకెక్కింది.

పట్టాల కోసం సాగుదారుల ఆవేదన

ప్రభుత్వ భూముల్లోనే కట్టుకున్న ఇళ్లకు కరెంట్, నీరు, రహదారి సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. అయితే, తమ భూములకు పట్టామాత్రం ఎందుకివ్వట్లేదని సాగుదారులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు సర్వే చేసినప్పటికీ వివరాలు బయటపెట్టట్లేదని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ తెలిపారు. అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞాపనలు చేసినప్పటికీ భూయాజమాన్య పాస్ పుస్తకాలు దక్కట్లేదని వెల్లడించారు. చాలాకాలం ఎంతోమంది పట్టాల కోసం ఎదురు చూసి ప్రాణాలు కోల్పోగా కనీసం భవిష్యత్తు తరాలకైనా అందుతాయో లేదోనని సాగుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.